


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 30-8-2025



## సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి**

**నాటి విద్యార్థిగా నేడు ఎమ్మెల్యేగా శంకుస్థాపన చేయడం నాకెంతో సంతోషం..**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి గాను శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు.


మిగతా 4లో...





10


**దౌత్యంలో ప్రధాని విఫలం**

**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**



# గం'జాయ్'

## మత్తులో చిత్తవుతున్న యువత...


**కరీంనగర్ , ఆగస్టు 29:** జిల్లాలో కొద్ది మంది యువకులు గం'జాయ్'లో తేలిపోతున్నారు. ఆ మత్తుకు బానిసగా మారినవారు మత్తులో నుంచి బయటపడలేక విలవిలలాడుతున్నారు. ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన గంజాయి మత్తు ప్రస్తుతం జిల్లా కేంద్రాలకు, పల్లెలకు కూడా వ్యాపించింది. యువత, బాలురు కూడా గంజాయి భూతం బారినపడి ఆర్థికంగా, శారీరకంగా, కుటుంబ పరంగా తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. విద్యార్థులే లక్ష్యంగా గంజాయి మాఫియా తన అక్రమదందాను విస్తరిస్తున్నది. మత్తుకు బానిసలుగా మారిన వారితోనే గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు సాగిస్తోంది. ఏడు నెలల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో 31 కిలోల గంజాయిని పట్టుకున్నారు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ, విక్రయించిన 16 కేసుల్లో 39 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి మత్తుకు బానిసలుగా మారిన మరో 50 మంది వరకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించి వదిలేశారు. గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలను చేపడుతున్న మాఫియా పల్లెల్లోని అమాయక యువతకు అలవాటు చేసి మత్తు ఊబిలోకి లాగుతున్నది. ఒకసారి గమ్మత్తుగా అలవాటైన మత్తులో నుంచి యువత, విద్యార్థులు బయటకు రాలేకపోతున్నారు. దీంతో గంజాయి కొనుగోలుకు డబ్బులు లేకపోవడంతో మత్తుకు బానిసలుగా మారిన కొందరు యువకులే గంజాయిని ఇతరులకు విక్రయించే దందాను సాగిస్తూ పోలీసులకు పట్టుబడుతున్నారు. మరి కొందరు ఖర్చుల కోసం దొంగతనాలకు పాల్పతున్నారు. గంజాయితో నింపిన సిగరెట్లను 100 నుంచి 200 రూపాయలకు, 50 గ్రాముల గంజాయి పౌడర్‌ను 500 రూపాయలకు ఈ మాఫియా విక్రయిస్తున్నది. మరి కొందరు గంజాయి(హాష్) ఆయిల్‌ను సేవిస్తున్నారు. గంజాయి చాక్‌లెట్స్ కూడా మార్కెట్‌లోకి వచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో కోడ్ బాషను ఉపయోగించి గంజాయి మత్తు బానిసలకు గంజాయి చాక్లెట్లను కూడా విక్రయిస్తున్నారు. కరీంనగర్‌తోపాటు జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు, యువకులకు కొందరు ఏజెంట్లు ఒడిసా, విశాకపట్నం వంటి ఇతర ప్రాంతాల నుంచి కరీంనగర్‌కు గంజాయి తీసుకువచ్చి సరఫరా చేస్తూ విద్యార్థులను బానిసలుగా మార్చుతున్నారు. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల పక్కన చెట్ల పొదల్లో విద్యార్థులు గంజాయిని సేవిస్తున్నట్లు ఇటీవల తనిఖీలలో వెల్లడైంది. విద్యార్థులు గమ్మత్తుగా మొదలుపెట్టిన గంజాయి మత్తుకు బానిసగా మారి అందులోనే కూరుకుపోతు న్నారు. కొంత కాలం క్రితం కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన 10 మంది యువకులు ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసుల తనిఖీల్లో గంజాయితో చిక్కిన ఘటన కలకలం సృష్టించింది.

**లద్నాపూర్ భూ నిర్వాసిత**

## సమస్యపై మంత్రి శ్రీధర్ బాబు హామీ

రామగిరి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : లద్నాపూర్ గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు శుక్రవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కలిసి తమ 283మందికి సంబంధించిన ఆర్ అండ్ ఆర్ సమస్యపై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పునరావాసం ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ప్యాకేజీ మంజూరుకు చొరవ చూపాలని కోరారు. నిర్వాసితుల విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించారు. సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కు ఫోన్ చేసి వారం రోజుల్లో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.


మిగతా 5లో...

# సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో గణేశుడికి 9,99,999 కరెన్సీ నోట్లతో అలంకరణ

## భక్తులను ఆకట్టుకున్న గణనాథుడు

**సుల్తానాబాద్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో గణేష్ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం రాత్రి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో గణేశుడికి 9,99,999 ... (తొమ్మిది లక్షల 99 వేల 999 రూపాయల కరెన్సీ నోట్లతో అలంకరించగా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.... ఈ కరెన్సీ అలంకరణ లో 500 ... 100... 50... 20... 10 రూపాయల నోట్ల ను అలంకరించడం జరిగింది.... కరెన్సీ తో అలంకరించిన తర్వాత పెద్ద ఎత్తున భక్తులు వచ్చి గణేశుని దర్శించుకున్నారు... సుల్తానాబాద్ లోనే ఇదొక స్పెషల్ అట్రాక్ట్ గా నిలిచింది.



# ఘనంగా నేషనల్ స్పోర్ట్ డే

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో మేజర్ ధ్యాన్చంద్ జన్మ దినమును పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఇందులో భాగంగా కబడ్డీ, వాలీబాల్ మరియు ఆర్చేరి క్రీడా పోటీలను క్రీడల యందు ఆసక్తి గల బాల బాలికలకు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు ఏ రాందాస్ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చేతుల మీదుగా, పిడి సురేష్ చేతుల మీదుగా బహుకరించారు. ఇట్టి కార్యక్రమానికి దాదాపు 100 మంది బాలబాలికలు హాజరైనారు మరియు ఇటి కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయ సిబ్బంది మరియు వాలీబాల్ అకాడమీ కోచ్లు అలాగే ఖేలో ఇండియా సెంటర్ కాబట్టి కోచ్ మరియు ఇతర స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు



పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బండలింగంపల్లిలో కమ్యూనిటీ ప్రోగ్రాం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు :29 (ప్రజాజ్యోతి) :**
బండలింగంపల్లి గ్రామంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై కే. రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ మోసాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. అలాగే ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి:**
నగరంలోని ఆదర్శనగర్ శివాలయం ఆవరణలో ఆదర్శనగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు విశ్వపతి శర్మ,ఆలయ అభివృద్ధి కమిటీ ధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చుకున్నారు.కాలనీకి చెందిన 40 మంది ఆడపడుచులతో కుంకుమార్చన కార్యక్రమం దాదాపు గంటన్నరకు పైగా సమయం తీసుకున్న అందరూ ఉపవాస దీక్షతో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుంకుమార్చన కార్యక్రమానికి వచ్చినవారు పంతులు చెప్పిన విధంగా మంత్రాల ఉచ్చరణతో భక్తిపార్వశంతో మునిగిపోయారు.కుంకుమార్చన పూజ ఎక్కడైనా ఒకరు లేదా ఇద్దరితో చేయిస్తారు కానీ ఇక్కడ మాత్రం కాలనీవాసులు మొత్తం ఎంతమంది దేవుని సన్నిధిలో ఉన్న అందరూ కుంకుమార్చన చేసుకునేందుకు ఎటువంటి ఆంక్షలు లేవని అందరూ పాల్గొనే అవకాశాన్ని యూత్ సభ్యులు కల్పించారు.ఈ సందర్భంగా గణేష్ కమిటీ నిర్వాహకులైన వైద్యుల శివనాథ్,సిద్ధ వంశీకృష్ణ (మిట్టు),వైద్యుల నిశాంత్,ఇట్టినేని అవినాష్,ఇ.అరుణ్ కుమార్,ఇ రిశ్వంత్,రాచకట్ల రిషికేష్,అరవింద్ మర్రి బిన్నీ, కాల హర్షిత్,తోట శివ సాయిలు దగ్గరుండి కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేలా దగ్గరుండి చూసుకున్నారు.

# మాజీ సర్పంచ్ అంతక్రియల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్



**కోనరావుపేట: ఆగస్టు 29.(ప్రజా జ్యోతి):**
సుద్దాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏనుగు సుజాత కరీంనగర్లో మృతిచెందగా వారి అంతక్రియల్లో పాల్గొన్న కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య పాల్గొని తన కుమారుడు సందీప్ రావు ను మనోధైర్యాన్ని కోల్పోవద్దని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అతని వెంట మాజీ సర్పంచ్ కచ్చుకాయల బాలరాజు దొబ్బల ప్రవీణ్ ఔరం సురేష్ లు ఉన్నారు.

# ఉద్యోగ ప్రకటన

**కొనరావుపేట: ఆగస్టు.29(ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా మంజూరైన 13 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించడానికి గాను 13 మహిళా భోదకులు మరియు 13 మంది మహిళ ఆయాలను నియమించాలని గౌరవ జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల అనుమతించారు. అందుకుగాను స్థానికులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరనైనది.1) బోధకులుగా పనిచేయుటకు గల అర్హతలు: ఇంటర్మీడియట్ మరియు తత్సమానం (పూర్వ ప్రాదమిక లేదా ప్రాదమిక విద్య కోర్సు చేసినవారికి, మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును).గౌరవ వేతనం: 8000/-2) ఆయాగా పనిచేయుటకు గల అర్హతలు: 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు. గౌరవ వేతనం: 6000/-వయస్సు నోటిఫికేషన్ నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వరకు(ఎస్సీ ఎస్టీ బిసి హెచ్ డబ్ల్యు ఎస్)వారికి 5 సంవత్సరాల సడలింపు మాజీ సైనిక ఉద్యోగులకు మూడు సంవత్సరాల సడలింపు మరియు దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు), స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.దరఖాస్తులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, నందు తేదీ: 30.08.2025 సాయంత్రం 5 గంటల లోపు. దరఖాస్తు పత్రాలు సమర్పించలని తెలిపారు.



:: ఉద్యోగ ప్రకటన::

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా మంజూరైన 13 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించడానికి గాను 13 మహిళా భోదకులు మరియు 13 మంది మహిళ ఆయాలను నియమించాలని గౌరవ జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల గారు అనుమతించారు. అందుకుగాను స్థానికులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరనైనది.

**1) బోధకులుగా పనిచేయుటకు గల అర్హతలు:** ఇంటర్మీడియట్ మరియు తత్సమానం (పూర్వ ప్రాదమిక లేదా ప్రాదమిక విద్య కోర్సు చేసినవారికి, మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును).

*** గౌరవ వేతనం: 8000/-**

**2) ఆయాగా పనిచేయుటకు గల అర్హతలు:** 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు.

**గౌరవ వేతనం: 6000/-**

**వయస్సు (Age);** నోటిఫికేషన్ నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వరకు (SC/ST/BC/HWS వారికి 5 సంవత్సరాల సడలింపు మాజీ సైనిక ఉద్యోగులకు మూడు సంవత్సరాల సడలింపు మరియు దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు), **స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.**

దరఖాస్తులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, నందు తేదీ: 30.08.2025 సాయంత్రం 5 గంటల లోపు తీసుకోబడును. దరఖాస్తు పత్రాలు మరియు ఇతర వివరాలు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి పొందగలరు.

**Schools List:**

| S.No | Name of the Mandal | Name of the School | Pre Primary Instructor | Aaya |
|---|---|---|---|---|
| 1 | BOINPALLI | MPPS STAMBAMAPALLY | 1 | 1 |
| 2 | CHANDURTHI | MPPS KISTAMPET | 1 | 1 |
| 3 | CHANDURTHI | MPPS RAMARAOPALLY | 1 | 1 |
| 4 | ELLANTHAKUNTA | MPPS ELLANTHAKUNTA | 1 | 1 |
| 5 | ELLANTHAKUNTA | MPPS GALIPALLY | 1 | 1 |
| 6 | GAMBHIRAOPET | MPPS LINGANNAPET | 1 | 1 |
| 7 | KONARAOPET | MPPS PALLI MAKTHA | 1 | 1 |
| 8 | MUSTABAD | MPPS AVUNUR | 1 | 1 |
| 9 | THANGALLAPALLI | MPPS JILLELLA | 1 | 1 |
| 10 | VEMULAWADA U | MPPS AYYORUPALLY | 1 | 1 |
| 11 | YELLAREDDYPET | MPUPS RAJANNAPET | 1 | 1 |
| 12 | YELLAREDDYPET | MPPS R. THIMMAPUR | 1 | 1 |
| 13 | YELLAREDDYPET | MPPS AGRAHARAM | 1 | 1 |
| Total | | | 13 | 13 |

District Educational Officer &
Ex-Officio Project Officer (FAC),
SS, Rajanna Siricilla

**Application Formats for Pre-Primary Instructor & Aaya**
**District: RAJANNA SIRCILLA**

Passport Size Photo

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి ) :**
జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎస్ రజిత సిరిసిల్ల అంబేద్కర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల నిల్వ నిల్వలను,మందుల నిల్వలను పరిశీలించి తరువాత డ్రై డే ను ఇళ్లల్లో పర్యవేక్షించినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అభినయ్, సోనీ మనీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం




**కరీంనగర్ రూరల్, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి:** కరీంనగర్ మండలం పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శిలకు క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు,టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కే. సురేందర్ డిటీఎం,హెల్త్ సూపెర్వైజర్, టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది వనిత,శ్రీను,రాజేందర్, అనిల్,పారిజాతము, రాజబోసు,42 పంచాయతీ కార్యాదర్శ లు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి గ్రామపంచాయతీలో ఓటర్ లిస్టు పరిశీలన

**తంగళ్ళపల్లి ఆగస్టు 29: ( ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలోఓటర్ లిస్టు పరిశీలన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ ఓటర్ లిస్టు పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఓటర్ లిస్టులో అభ్యంతరాలు, మార్పులు పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, నాయకులు పడిగేల రాజు, కందుకూరు రామాగౌడ్, నేరెళ్ల అనిల్ గౌడ్, ఓగ్గు బాల్లింగం, వెంగళ రమేష్, జంగపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి మండలంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం

**తంగళ్ళపల్లి ఆగస్టు 29:(ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎన్నికలపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోల ఆంజనేయులు, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, జిల్లా సోషల్ మీడియా జూకంటి అఖిల్, ప్రధాన కార్యదర్శులు ఇటికల రాజు, కోసిని వినయ్ యాదవ్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కాశీగంటి రాజు, కొడం భవిత, ఇటికల మహేందర్, బక్కశెట్టి రాజేందర్, బూత్ అధ్యక్షులు కలికోట చరణ్, అమరగుండ రాజు, జంగం కిషన్, గోనపెల్లి శ్రీనివాస్, భాస్కర్, కర్నే గణేష్, నాగుల శ్రీనివాస్, కట్కం మధుసుదన్, పిట్టల దేవరాజు, పిట్టల పరుశు రాములు, సామల బాలమల్లేశం, ఆసాని లక్ష్మారెడ్డి, నక్కా అశోక్, జలపతి, కృష్ణ, ఎల్లయ్య, బోయ రమేష్, కిట్టు, గొర్రె మహేష్, దాసరి రాజు, స్వామి, బరిగల రాజు, కట్కూరి తిరుపతి, కొమురయ్య, కొనబోయిన తిరుపతి, జిందం సంతోష్, బండారి మల్లికార్జున్, బండారి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మార్కండేయ ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, కుంకుమ పూజలను పద్మ శాలి కులస్తులు, మహిళలు,గణాంగ నిర్వహించారు. భక్తిశ్రద్ధల తో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య,ఏఎంసీ చైర్పర్సన్ సబేరా బేగం, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో సత్తయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, పలు పార్టీల నాయకులు పాల్గొని గణనాథునికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా



భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు రాపల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శి వనం రమేష్, గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు గోష్కే దేవదాస్, శ్రీరామ్ సుదర్శన్, కోశాధికారి వనం బాలరాజు, సంయుక్త కార్యదర్శి రాపల్లి అంబదాస్, యూత్ అధ్యక్షుడు సుంకి భాస్కర్, ప్రధాన కార్యదర్శి సుంకి విష్ణుమూర్తి, ఉపాధ్యక్షుడు గోస్కె శ్రీనివాస్, పాల్గొన్నారు

# పంది వాగుపై బ్రిడ్జిని నిర్మించండి

**చొప్పదండి లో శిథిలమైన తారు రోడ్ల ను పునర్ నిర్మించాలి**

**సాగునీటి సమస్యలు తీర్చాలి**

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుక్రవారం తహసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని ఏకైక వాగు పంది వాగు కొద్దిపాటి వర్షానికి ఉప్పొంగుతూ ఆర్నకొండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాలైన రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో పాటు ప్రయాణీకులు ప్రమాదానికి గురై మృత్యువాత పడే అవకాశం ఉందని, తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని అర్నకొండ నుండి మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి రోడ్డు పునర్నిర్మించాలని,భూపాలపట్నం-వెదురుగట్ట, చొప్పదండి - మంగళపల్లి , రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట, చాకుంటా నుంచి వెదురుఘట్ట, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు.అదేవిధంగా వరద కాలువ నుంచి చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలైన గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి చిట్యాలపల్లి మంగళపల్లి తదితర గ్రామాలకు కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని , రేవెల్లి రాగంపేట మినీ ట్యాంక్ బండ్ రిపేరు చేయడమే కాకుండా, ఎల్లంపల్లి నీటితో రెవెల్లి రాగంపేట కుంటలు చెరువు లకు షష్ట నీటి సౌకర్యం కల్పించాలని వివిధ గ్రామాలలోని కాలువలను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆర్నకొండ, చొప్పదండి గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్



ఇండ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులు వర్షాలకు గుడు లేక నానా కష్టాలు పడుతున్నారని డబల్ బెడ్ రూములు పూర్తిచేసి లబ్ధిదారులకుఅప్పగించాలన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పూర్తిగా అడగంటి వర్షాలకు డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నివారణ చర్యలు చేపట్టేలా పంచాయతీ అధికారులను ఆదేశించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్తయ్య గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నేతలు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు: 29 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సత్తయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత పాతూరి భూపాల్ రెడ్డి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ మర్రి వెంకట రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వంగ గిరిధర్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎస్.కే. సాహెబ్, మండల గౌడ్ సంఘం నాయకులు దత్తాద్రి గౌడ్, పందిర్ల లింగం గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, పెద్ద బాపురెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



కొనరావుపేట: ధర్మారం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపన్యాసాలు పెయింటింగ్ పోస్టర్ మేకింగ్ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మురళి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని క్రీడలు వ్యక్తి యొక్క మానసిక శారీరక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు ఈ సందర్భంగా మండల స్థాయి కోకో మరియు కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనందున పిడి మేడం రేణుక మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# ఎల్లారెడ్డిపేట మండలంలో వరద ఉధృతి -రహదారుల బంద్

### వాగులు దాటకుండా పోలీసుల హెచ్చరికలు - ప్రజలకు అప్రమత్తం



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎల్లారెడ్డిపేట మండలంలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల అలుగులు పారిపోతూ రహదారులు దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కోరుట్లపేట వాగు ఉధృతి సింగసముద్రం చెరువు అలుగు పారడంతో గంగమ్మగుడి వద్ద లోలెవెల్ వంతెన పైకి నీరు ప్రవహించింది. దీంతో గొల్లపల్లి–%కోరుట్లపేట, గంభీరావుపేట–గొల్లపల్లి మల్లారెడ్డిపేట గ్రామాల రహదారి మూసివేయబడింది. వాగు వద్ద పోలీసులు రక్షణ చర్యలు చేపట్టి వాహనాలు, ప్రజలను ఆపుతున్నారు. ఎంపీడీఓ సత్తయ్య, తాసిల్దార్ సుజాతవరదప్రవాహాన్ని పరిశీలి ంచి, పంచాయతీ కార్యదర్శులకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**మానేరు వాగు ప్రమాద స్థాయి**

పదిర–రామలక్ష్మణపల్లి మధ్య మానేరు వాగు మూడు రోజులుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. నారాయణపూర్%–%బండలింగంపల్లి రహదారిపై బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు వెంటనే ఆ మార్గాన్ని మూసివేశారు.

**ఎగువ మానేరు ఉగ్రరూపం**

ఎగువ మానేరు ప్రాజెక్టు నిండిపోవడంతో వాగులు ఉప్పొంగి గంభీరావుపేట%–%లింగన్నపేట రహదారి కొట్టుకుపోయింది. మానేరు నది పై నిర్మించిన ఎత్తైన వంతెనలు కూడా అనుకోని వరద నీటితో ప్రమాద స్థాయిలో మునిగిపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**అధికారుల సమీక్ష**

జిల్లా రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు వరద పరిస్థితిని నిత్యం సమీక్షిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి**

**నాటి విద్యార్థిగా నేడు ఎమ్మెల్యేగా శంకుస్థాపన చేయడం నాకెంతో సంతోషం..**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)
సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి గాను శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మొబీన్, చందు, కాలేజీ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

సుల్తానాబాద్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి) :
హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఖో ఖో కేలో ఇండియా సెంటర్లో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి జిల్లా డివైస్ ఓ సురేష్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ ఒక లెజెండరీ ఫీల్డ్ హాకీ ఆట గాడని, ఆయన తన అద్భుతమైన బంతి నియంత్రణకు ప్రసిద్ధి చెందాడని, అందుకే అతన్ని 'హాకీ విజార్డ్' లేదా 'హాకీ మాంత్రికుడు' అని పిలుస్తారని అన్నారు. ఆయన 1928, 1932,1936 ఒలింపిక్స్‌లో భారతదేశం వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారతదేశంలో హాకీకి స్వర్ణయుగంగా పరిగణించబడే కాలంలో, ధ్యాన్ చంద్ తన అద్భుతమైన గోల్స్,ఆట తీరుతో ప్రపంచవ్యాప్తంగా హాకీ క్రీడాకారుడిగా ప్రాచుర్యం పొందాడు. ఆయన జయంతి అయిన ఆగష్టు 29న భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, ఖో ఖో కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

**ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)



ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

## న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి

**-డీఎల్ఎస్ఏ కార్యదర్శి స్వప్న రాణి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),ఆగస్టు 29:



ప్రతి ఒక్కరూ దేశ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం-2లో డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వప్న రాణి మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల చాలామంది తమ హక్కులను కోల్పోతున్నారని, అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో తమకు,తమ కుటుంబాలకు,సమాజానికి మేలు చేయవచ్చని ఆమె సూచించారు. ఈ సదస్సు యువతలో న్యాయ స్పృహను పెంపొందించడానికి ఉద్దేశించినదని తెలిపారు. సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు. ముఖ్యంగా,పోక్సో చట్టం,బాల కార్మిక చట్టం, సైబర్ క్రైమ్స్,మహిళల హక్కులు,పౌర చట్టాలు వంటి వాటిపై పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్,భాను,సంకీర్తన,ఆర్.రూప్నీ,ఐర్ల రమేష్ బాబు,శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే ఎజెండాగా పనిచేయాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు**

రామడుగు,ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)



స్థానిక సంస్థల ఎన్నికలే ఎజెండాగా పనిచేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త టిఆర్ఎస్ పార్టీ విజయంగా పనిచేయాలని అన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో నోటీస్ బోర్డు లిస్టులో పేర్లు ఉన్నాయో,లేవో చెక్ చేసుకుని ఏదైనా తప్పులు ఉన్నచో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, హౌటు మురళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మామిడి,తిరుపతిగంట్ల వెంకటరెడ్డి,పూదూరి మల్లేశం,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు కోసం సంఘటితం కావాలి

**హమాలీ కార్మికుల ఐక్యతే సంక్షేమ బోర్డుకు పునది**

**తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, అన్నేడి వెంకటరెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 29:** హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటుకై కార్మికులు సంఘటితం కావాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, ఏ. వెంకట్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే గుడ్ షెడ్ హమాలీల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జంగా సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కార్మిక క్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలో వేల సంఖ్యలో హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని కార్మికులకు భద్రత, భరోసా, కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, హమాలీలకు గుర్తింపు కార్డులు ఇచ్చి భద్రత – భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సమయంలో కూడా ఆయన వెంట పాదయాత్రలో లక్షలాదిమంది హమాలీ కార్మికులు పాల్గొన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్ఫాం గిగ్ కార్మికులకు బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, కానీ హమాలీల వెల్ఫేర్ బోర్డు మాట మాత్రం మరిచిపోయారని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలీల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా హమాలీల పక్షాన



తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ గా హమాలీ బోర్డ్ సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ ప్రతి జిల్లాలో మహా సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తూ మెమోరాండాలు అందజేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వచ్చే నెలలో పెద్ద ఎత్తున జిల్లా మహా సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్, కామ భూమన్న, కొమ్ము మధు, కీసరి సదయ్య, చంద్రయ్య, బండారి రమేష్, కొమ్ము సందీప్, తిరుపతి, రవి, అంబటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి),ఆగస్టు 29: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గాయత్రీ విద్యానికేతన్ లో క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా%ఎ%గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు వాళ్ళ యొక్క జీవితంలో ఆటలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించవలసిన నియమ నిబంధనలను దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులైన ఆకుల అజయ్ మరియు బట్టల మంజుల లను సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రజనీ



దేవి ప్రిన్సిపల్ విజయ్ మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించు విఘ్నేశ్వర

**- ప్రభుత్వానికి హామీలను నెరవేర్చే శక్తినీవ్వు**

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా విఘ్నాలు తొలగించు విఘ్నేశ్వరా అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రార్థించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని రావుల చెరువుకట్ట గణేశ్ మండపంలో గణపతి హొమం లో పాల్గొని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చె శక్తినివ్వాలని కోరామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా దుష్టశక్తులను తరిమి వేసి ప్రభుత్వాన్ని ముందుకు నడిపే విధంగా చూడాలని భగవంతుని ప్రార్థించామన్నారు. రాష్ట్రంలో అనుకోకుండా భారీ వర్షాలు కురవడం వల్ల ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పంట పొలాల్లో వరద నీరు చేరి రైతాంగం నష్టపోయిందని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా పరిహారం చెల్లించి ఆదుకుంటాం అన్నారు.

## లద్నాపూర్ భూ నిర్వాసిత సమస్యపై మంత్రి శ్రీధర్ బాబు హామీ

రామగిరి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :



లద్నాపూర్ గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు శుక్రవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కలిసి తమ 283మందికి సంబంధించిన ఆర్ అండ్ ఆర్ సమస్యపై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పునరావాసం ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ప్యాకేజీ మంజూరుకు చొరవ చూపాలని కోరారు. నిర్వాసితుల విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించారు. సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కు ఫోన్ చేసి వారం రోజుల్లో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అంతే కాకుండా మంథని ఆర్డీవో సురేష్ కు ఆదేశాలు జారీ చేస్తూ, బిట్టుపల్లి సమీపంలో లద్నాపూర్ ప్రజలకు ప్లాట్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా కఠినంగా పర్యవేక్షిస్తానని కూడా హామీ ఇచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం రామచంద్రరావు, పొన్నం సత్యనారాయణ గౌడ్, మెడగొని రామచందర్ గౌడ్ లతో పాటు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 29:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం అన్నదాతల అవస్థలు

**ప్రభుత్వ తీరుపై అసహనం...**

**రామడుగు,ఆగస్టు 29(ప్రజా జ్యోతి)**



యూరియా కోసం అన్నదాతల అవస్థలు అంతా ఇంత కాదు. రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో ఓ ఫర్టిలైజర్ షాపులో శుక్రవారం అన్నదాతలు యూరియా బస్తాల కోసం బారులు తీరారు. ఉదయం వచ్చి లైన్ లో నిలబడ్డా కూడా బస్తాలు అందడం లేదని పలువురు రైతులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి యూరియా సరఫరా పెంచి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి

**పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు29:**



ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపించాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ అధికారులకు సూచించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద గల ఆయన కార్యాలయానికి వచ్చిన ఆయన ప్రజలనుండి వినతులను స్వీకరించి తదుపరి చర్యలకోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, నియోజకవర్గంలో యూరియా కొరతలేకుండా చూడాలని, యూరియాకోసం రైతులు ఇబ్బందులు పడకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. సుభాష్ నగర్ కాలనీ వాసులకోసం స్మశానవాటిక నిర్మాణం, మేర కులస్థులకు కుట్టుమిషన్లు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్, సజ్జాద్, భూమయ్య, కల్వల శ్రీనివాస్, రాజేష్, వునుకొండ సతీష్, తూముల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గెలుపు ఓటముల్లోనూ వ్యక్తిత్వ వెలుగు, సనాతన స్ఫూర్తి

**గొల్లపల్లి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి**
జీవితం గెలుపుఓటముల సమ్మేళనం మనసు వాటిని ఏ కోణంలో అర్థం చేసుకుంటుందో వాటిని ఏ విధంగా స్వీకరిస్తామోనే మన వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తుంది ఎదుటివ్యక్తిగెలుపుని అంగీకరించ డానికి కారణాలు వెతికే మనసు, ఓటమిఆలోచనలో మునిగిపోతుందిఎదుటివ్యక్తి ఓటమిని అంగీకరించడానికి కారణాలు వెతికే మనసు విజయం వైపు అడుగులు వేస్తుంది. ఇది సాధారణ వాక్యం కాదు, లోతైన సత్యం వ్యక్తిత్వం ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ఇదే ఒక ప్రమాణం. ప్రస్తుత గ్లోబలైజేషన్ యుగంలో యువతకు ఇది అత్యంత అవసరం నేటి కాలంలో బాహ్య ప్రభావాలు, మాయాజాలాలు, భోగభాగ్యాల వలలు యువత ఆలోచనలను మలుపు తిప్పి, నిజమైన విలువలను దూరం చేస్తున్నాయి. కానీ గెలుపు కేవలం పదవి గెలవడం, డబ్బు సంపాదించడం, పేరు ప్రతిష్టలు పొందడమే కాదు. నిజమైన విజయం అంటే విలువలతో బ్రతకడం, ఓటమిని పాఠంగా మలచుకోవడం, సనాతన ధర్మాన్ని అనుసరించడం.భగవద్గీతలోని శ్రీకృష్ణుడి ఉపదేశం ఇలా మన కర్మను చేయడం మన బాధ్యత, ఫలితాన్ని స్వీకరించడం మన విజయం. గెలిచినవాడిని అసూయతో చూడకూడదు, ఓడినవాడిని హేళన చేయకూడదు. సత్యాన్ని నిలబెట్టేవాడు మాత్రమే అసలైన విజయం సాధిస్తాడు ఇదే సనాతన స్ఫూర్తియువత ఈ పాఠాన్ని లోనికి తీసుకోవాలి. టెక్నాలజీ, సైన్స్ నేర్చుకోవడం సరే, కానీ మన సాంప్రదాయాన్ని మర్చిపోకూడదు. మన పండుగలు, వ్రతాలు, కుటుంబ బంధాలు, ధార్మిక విలువలు ఇవే మన నిజమైన శక్తి ప్రపంచానికి వెలుగు చూపిన భారతీయ సంస్కృతిని మనమే గౌరవించాలి. అప్పుడు మాత్రమే మన గెలుపు నిజమైనది అవుతుంది.యువతకు ఓటమి అంటే పతనం కాదు, అది ఒక పాఠం గెలుపు అంటే అహంకారం కాదు అది బాధ్యత. వ్యక్తిత్వం ఈ రెండు కోణాలను అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే భవిష్యత్తు దృఢమవుతుంది. సనాతన ధర్మం ఇచ్చే శాశ్వత బోధ "ప్రపంచాన్ని గెలుచుకోవాలంటే, ముందుగా మన మనసును గెలవాలి." గెలుపు ఓటముల్లోనూ వ్యక్తిత్వాన్ని కాపాడుతూ, సంస్కృతిని నిలబెట్టుకోవడమే నేటి గ్లోబలైజేషన్ యుగంలో నిజమైన విజయ గాథ.



**అనంతుల భూమయ్య**
**సామాజిక కార్యకర్త, విశ్లేషకుడు**

# విఘ్నాలను తొలగించేవాడే వినాయకుడు

**జగిత్యాల,ఆగస్టు 29, (ప్రజాజ్యోతి)**



నిశ్శబ్దం యొక్క విలువ వినాయకుడి మాటల్లో వేదవ్యాసుడు మహాభారతాన్ని ఆశువుగా చెప్తుంటే, వినాయకుడు నిరాటంకంగా వ్రాసి ఆ పంచమవేదాన్ని మనకందించిన విషయం తెలిసిందేగదా ! అంతా వ్రాయటం పూర్తిచేసిన తర్వాత, వేదవ్యాసుడు విఘ్నేశ్వరుని, ' విఘ్నేశా ! ఇది వ్రాయటంవలన నీవు, దీనిని చదవటంవలన మానవకోటి పునీతులౌతారు. పరమాత్మ నానోటిద్వారా చెప్పించిన అమృతవాక్కులు నీవు వ్రాశావు. అయితే, నాకు ఆశ్చర్యం కలిగించిన విషయం ఒకటుంది. అది ఏమంటే, నేను నీకు ఎన్నో వేలపదాలు శబ్దరూపంలో చెప్పాను. కానీ, నీనోటి నుండి ఒక్క వాక్యం కూడా రాలేదు. నీకు ఇంతటి సంయమనం ఎలా అలవడింది ? అని అడిగాడు.దానికి విఘ్నేశ్వరుడు చిరునవ్వుతో తలపంకించి, ' మహర్షి వేదవ్యాసా ! కొన్నిదీపాలలో చాలా ఎక్కువనూనె వుంటుంది. కానీ, కొన్నింటిలో చాలా తక్కువనూనె వుంటుంది. అయినా, యే దీపానికీ చిరకాలం నిరంతరంగా వెలిగేంతనూనె కలిగివుండడం అయ్యే పనికాదు. అదే విధంగా, మానవులకైనా, రాక్షసులకైనా, దేవతలకైనా సరే, పరిమితమైన జీవితం వుంటుంది. ఎవరైతే ఆత్మ సంయమనంతో, వాళ్ళవాళ్ళ శక్తులని ఓర్పుతో పరిస్థితులను అర్థం చేసుకుని ఉపయోగించుకుంటారో, వాళ్ళు తమ జీవితాంతం పూర్తి తేజస్సుతో జీవిస్తారు.ఆత్మ సంయమనానికి మొదటి మెట్టు, వారివారి వాక్కును నియంత్రించుకోవడం. ఎవరైతే నియంత్రించుకోలేరో వారి శక్తి వృధాగా పోతుంది. వాక్కు నియంత్రణ వలన దానిని నివారించవచ్చు. అందుకనే నేనెప్పుడూ, నిశ్శబ్దానికి వున్న శక్తిని నమ్ముతాను.' అని విపులంగా నిశ్శబ్దానికి వున్న శక్తిని గురించి వినాయకుడు వ్యాస భగవానునికి విపులీకరించాడు.ఇక్కడ మనం కథ లో తెలుసుకోవలసింది. వినాయకుడి ఉపదేశం %-% జీవితం అనేది పరిమితమైనదే. మన శక్తులు, సామర్థ్యాలు కూడా పరిమితమే. వాటిని వృథా చేయకుండా, సంయమనంతో, సమయోచితంగా వినియోగించగలవాడే తన జీవితాన్ని సంపూర్ణంగా, తేజస్సుతో గడపగలడు.వాక్కు నియంత్రణ %-% మనిషి శక్తిలో పెద్ద భాగం మాటల ద్వారానే వృథా అవుతుంది. ఆలోచించకుండా మాట్లాడటం వల్ల శక్తి తగ్గిపోతుంది, మనసు కూడా చంచలమవుతుంది. మాటల నియంత్రణ అంటే నిశ్శబ్దం. అది మనకు శాంతి, శక్తి, లోతైన జ్ఞానం అందిస్తుంది.నిశ్శబ్దం శక్తి %-% నిశ్శబ్దం అనేది బలహీనత కాదు. అది ఒక శక్తి. మనలోని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది, ఆలోచనలను పదును పెడుతుంది, ఇతరులను లోతుగా అర్థం చేసుకునే శక్తిని ఇస్తుంది.ఇక్కడ వినాయకుడు చెప్పినది మన రోజువారీ జీవితానికి కూడా వర్తిస్తుంది.తక్కువగా మాట్లాడటం అవసరమైతేనే మాట్లాడటం మిగతా సమయాల్లో ఆలోచనలో, ధ్యానంలో, కార్యంలో ఉండటం ఇవి అన్నీ మన శక్తిని కాపాడే నిశ్శబ్ద సాధనగా మారతాయి.

# తెలుగు భాష దినోత్సవం

**జగిత్యాల అర్బన్, ఆగస్ట్29, ప్రజాజ్యోతి**
మనం జీవితంలో మర్చిపోలేని జీవితాంతం గుర్తు పెట్టుకోవలసినవి మూడు మనల్ని నవమాసాలు మోసి కని పెంచిన తల్లి (పెంచిన తండ్రికూడా) మన మాతృ భూమి మాతృ భాష . మీరు ఏమి చదివినా ఎంత చదివినా మన మాతృభాష తెలుగు తరువాతే అని ప్రతి తెలుగు వాడు గుర్తుంచుకోవాలి దేశభాష లందు తెలుగు లెస్స అని దేశ విదేశీయులు మన భాషని సంస్కృతిని ఎంతగానో అభిమానిస్తున్నారు కానీ మనం మాత్రం ఇంగ్లీషు చదువులు ఇంట్లో కూడా ఇంగ్లీష్ మాట్లాడడం ఒక ఫాషన్ గా మారింది. నేడు ప్రపంచంలో బ్రతకాలంటే విద్యను ఆంగ్ల భాషలో అభ్యసించడం తప్పని సరి కాని ప్రతి తెలుగు వాడు తెలుగు భాష ని తప్పక రాయడం చదవడం నేర్చుకుని తీరాలి ఇంట్లో తెలుగు మాత్రమే మాట్లాడాలి మమ్మీ డాడీ అని పిలవ కుండ అమ్మ నాన్న అని అన్న అక్క పిన్ని మావ బావ తాత అమ్మమ్మ నాయనమ్మ బాబయ్య అత్త అని పిలవాలి ఈ పిలుపు పిలిచేటప్పుడు ఎంతో ప్రేమ ఉట్టిపడుతుంది వినేవాళ్ళకి ఆ పిలుపు లో ఎంతో ఆప్యాయత అభిమానం కనిపిస్తుంది ఇంక ఇంట బయట రైస్ కర్రీ దాల్ అనకుండా అన్నం కూర పప్పు చారు పులుసు అని అడగడం నేర్చుకోవాలి ఇద్దరు తమిళియన్లు కలిసినప్పుడు చక్కగాఎలాతమిళంలో మాట్లాడుకుంటారో అలాగే తెలుగు వాళ్ళు తెలుగులో మాట్లాడుకోవాలి మన భాషను మనం ప్రేమించాలి గౌరవించాలి ఎవరైనా లోకువ చేసిన చులకన చేసిన మనకెందుకులే అని చూస్తూ ఊరుకోకూడదు ఖండించాలి. తెలుగులో అక్షరాలు స్పష్టంగా పలకాలి ఎవరైనా తప్పుగా మాట్లాడితే సరిదిద్దాలి. తెలుగు భాషాభివృద్ధికి ప్రతి తెలుగువాడు తమవంతు సహకారం అందించాలి



**జై తెలుగు భాష**
**జైజై తెలుగు భాష**
**బి మల్లికార్జున దీక్షిత్**
**ఫ్యామిలీ కౌన్సిలర్ %&% కౌన్సిలింగ్ సైకాలజిస్ట్**
**సెల్ 91333 20425**

## శక్తి గణపతి దేవాలయంలో
# ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి)




జగిత్యాల పట్టణంలోని స్థానిక ధరూర్ క్యాంపులో కొలువై ఉన్న శక్తి గణపతి దేవాలయంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా, శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచలం సాయి వివరిస్తూ గణపతి నవరాత్రుల్లో స్వామివారి వద్ద కుంకుమ పూజలు చేసుకుంటే సకల సంతోషాలు సంతోషాలు కలిగి పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదిస్తాడు అనే నమ్మకంతో ఏ పూజ అయినా కానీ చేసే ముందు హిందూ సాంప్రదాయం ప్రకారం గణపతిని పూజించిన తర్వాతే ప్రతి ఒక్క పూజను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం రోజున శ్రీ శక్త గణపతి ఆలయం నందు చేశా కుంకుమ పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

**ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల టౌన్,ఆగస్టు 29, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ మండలం జగిత్యాల పట్టణానికి చెందిన 64 మంది లబ్దిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను ,89 మందికి కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 89 లక్షల రూపాయల విలువగల చెక్కులను,జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 52 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల,43 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ జడ్పీటీసీ లు ఎల్లారెడ్డి,పెండెం రాములు,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొలుగురి దామోదర్ రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సురేందర్ రావు, బాల ముకుందం,బాలే శంకర్,నక్కల రవీందర్ రెడ్డి,రౌతు గంగాధర్,గద్దం నారాయణ రెడ్డి,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయంలో
# ఘనంగా కుంకుమ పూజలు

**జగిత్యాల రూరల్, ఆగస్ట్29, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపం లో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో 2025 ఆగస్ట్ 29 భాద్రపద మాసం శుక్ల పక్షం శుక్రవారం షష్టి పర్వ దినం పురస్కరించుకొని మాతలచే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడిబియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు శ్రీనిజ, రజిత, మానస, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాణి నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 29, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ ఆర్యవైశ్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం రోజున బాతలుచే ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా మాతలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు.కుంకుమ పూజల అనంతరం మాతలు మాట్లాడుతూ దేశంలోనే ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అలాగే దేశ సరిహద్దులలో మనకొరకు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తూ పాటుపడు తున్న జవానుల కుటుంబాలు చక్కని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని వారి పిల్లల భవిష్యత్తు చక్కగా ఉండాలని శుక్రవారం రోజున గణపతి వద్ద కుంకుమ పూజలు చేసుకుంటూ ఆ విగ్నేశ్వరుని వేడుకున్నాము అని తెలిపారు. అలాగే పంటను పండి స్తున్న రైతులకు వర్షాలు కురిసి చక్కరి దిగుబడి రావాలని ఆ గణప య్యని వేడుకున్నారు.ఈకార్యక్రమ అనంతరము విచ్చేసినటువంటి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మాటలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులు

**జగిత్యాల,ఆగస్టు 29, ప్రజాజ్యోతి**



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి ఎడమ కాలుకు హెయిర్ లైన్ ఫ్యాక్చర్ కాగా హౌసింగ్ బోర్డ్ లో వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో ముక్క సత్యనారాయణ , దొంతుల రాములు, యాంసాని శ్రీనివాస్ యాంసాని సంతోష్, గుండ నరేష్ ,సూర శ్రీనివాస్ కలిసి వారు త్వరగా ఆరోగ్యం కోలుకోవాలని భగవంతుని కోరుకుంటున్నాము అని అన్నారు.

## మోదీ కానుకగా విద్యార్థులకు సైకిళ్లు



**కొడిమ్యాల,ఆగస్ట్ 29,(ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి గ్రామంలో మోధీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ చదివే విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు కానుకగా ఉచిత సైకిళ్లను బీజేపీ మండల అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి,ఎంఈఓ శ్రీనివాస్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా బాద్యులు వాసుదేవ రెడ్డి,కౌన్సిల్ మెంబర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పరీక్షల్లో అధిక ఉత్తీర్ణత సాధించడం కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తి ధ్యాన్‌చంద్ జ్యోతి, ఆరోగ్య సంస్కృతి సనాతన దారి

**జగిత్యాల,ఆగస్టు 29,ప్రజాజ్యోతి**




శుక్రవారం రోజు దేశవ్యాప్తంగా జరుపుకున్న జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణం. భారత హాకీ మాంత్రికుడు, ప్రపంచ వేదికపై దేశ కీర్తిని ఎగసిపడేసిన మహానీయుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆయనకు కృతజ్ఞతా నివాళులు అర్పించుకుంటున్నాము అని కోచ్ సుభాష్ తెలిపారు.ధ్యాన్‌చంద్ ప్రతిభ, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి వల్లే భారత హాకీ జట్టు ఒకప్పుడు ప్రపంచాన్ని వణికించింది. ఆయన పేరు కేవలం ఒక క్రీడాకారుడి పేరు కాదు, క్రీడల శక్తి ఏమిటో చూపిన శాశ్వత దీప్తి.క్రీడలు మనిషి జీవితంలో కేవలం వినోదం కోసం కాదు. అవి శరీరానికి బలాన్నీ,మనసుకు ప్రశాంతతనూ, సమాజానికి ఐక్యతనూ అందిస్తాయి.సనాతన ధర్మం ప్రకారం శరీరమే ఆలయం. ఆ ఆలయాన్ని పరిశుభ్రంగా, శక్తివంతంగా ఉంచడం వ్యాయామం, క్రీడలు, యోగా ద్వారా సాధ్యమవుతుంది. గీతలో చెప్పిన "యోగః కర్మసు కౌశలమ్" అన్న ఉపదేశం ప్రతి క్రీడాకారుని స్ఫూర్తికి తార్కాణం. శరీరం, మనసు, ఆత్మల సమన్వయం ద్వారానే మనిషి సంపూర్ణతను పొందగలడు.అయితే గ్లోబలైజేషన్ ప్రభావం కింద మన జీవనశైలి మారిపోయింది. పిల్లలు క్రీడా మైదానాల కంటే స్క్రీన్ల ముందు ఎక్కువ సమయం గడుపుతున్నారు.ఉద్యోగ జీవితంలో ఉన్నవారు రోజువారీ వ్యాయామాన్ని విస్మరించారు. పాఠశాలల్లో క్రీడలకు తగ్గ ప్రాధాన్యం లేకపోవడం వలన పిల్లల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, సహనశక్తి క్షీణిస్తున్నాయి. దీనివల్లే మధుమేహం, రక్తపోటు, హృద్రోగాలు చిన్న వయసులోనే దాడి చేస్తున్నాయి.ఇది సనాతన ధర్మం చెప్పిన వ్యాయామం, క్రమశిక్షణ, ఆహార నియమాలను విస్మరించడం వలన ఏర్పడిన దుస్థితి.మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి మనకు ఒక పాఠం చెబుతుంది. క్రీడలు కేవలం పతకాలు గెలుచుకోవడానికే కాదు, ఆరోగ్యకరమైన జీవనానికి మూలాధారం. ప్రతి విద్యాసంస్థలో క్రీడలు తప్పనిసరి కావాలి. ప్రతి కుటుంబం పిల్లలను మొబైల్ బందీ చేయకుండా క్రీడా మైదానాలకు ప్రోత్సహించాలి. ప్రతి పౌరుడు రోజూ కొంతసేపు అయినా వ్యాయామం చేయాలి.ఎందుకంటే ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యమే అన్ని విజయాల మూలం.ఈ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మనం ప్రతిజ్ఞ చేద్దాం. ధ్యాన్‌చంద్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, సనాతన ధర్మం చెప్పిన యోగ, వ్యాయామ, క్రీడా సంస్కృతిని మన జీవనంలో భాగం చేసుకుందాం. గ్లోబలైజేషన్ ప్రభావంతో కోల్పోతున్న మన శక్తిని, సంస్కృతిని తిరిగి సంపాదించుకుందాం.జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు – ఆరోగ్యమే మహాభాగ్యం, క్రీడాస్ఫూర్తే సనాతన జ్యోతి!

## కొడిమ్యాలలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**కొడిమ్యాల,ఆగస్ట్ 29,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా బాద్యులు వాసుదేవరెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గంలో అత్యధిక సీట్లు గెలిచే అవకాశం ఉన్నదని,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు బుచ్చి రాములు,సాయిబాబా, జనార్దన్,మహేందర్,మచ్చ రాజు,బల్కం రాజు,మహేందర్,సుధాకర్,అంజన కుమార్,తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.



## "తెలుగు మన సంస్కృతి, మన గర్వం"

**గొల్లపల్లి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలో 2025 ఆగస్టు శుక్రవారం రోజున తెలుగు అధికార భాషా దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు తెలుగు భాష మన గర్వకారణం, మన ఆత్మస్వరూపం అని అక్కడి వక్తలు గుర్తుచేశారు భాష అనేది కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాదు, అది మన సంస్కృతి, చరిత్ర, వారసత్వానికి ప్రతిబింబం అని తెలిపారు అధికార భాషా దినోత్సవం మనలో తెలుగు పట్ల గౌరవం పెంచే పుణ్యదినంగా నిలుస్తుందని భావవ్యక్తీకరణ జరిగింది.ఈసందర్భంలో ఆర్యవైశ్య సంఘము అధ్యక్షుడు అనంతుల భూమయ్య, కిరణ్, గౌరయ్య, అర్ర బుచ్చయ్య, ఎర్ర శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొని, తెలుగు భాష అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పాన్ని వ్యక్తపరిచారు. వారు తెలుగు భాషా వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇంగ్లీషు ఆధిపత్యం పెరుగుతున్న ఈ కాలంలో మనం తెలుగు మాట్లాడటంలో, రాయటంలో గర్వపడాలని పిలుపునిచ్చారు.

గ్రామ ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలుగు సాహిత్య మాధుర్యం, తెలుగు పండితుల గొప్పతనం, తెలుగు సంస్కృతి వైభవం గురించి చర్చలు జరిపి, భవిష్యత్ తరాలకు తెలుగు భాషను అందంగా అందించాలి అనే ఆత్మబంధంతో సత్కార్యక్రమంతొ ముగిసింది.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నేరెళ్ల సతీష్ రెడ్డి నియామకం

**మల్యాల, ఆగస్టు 29,ప్రజా జ్యోతి:**



చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల సతీష్ రెడ్డిని నియమిస్తూ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు , అసెంబ్లీ ,నియోజకవర్గాలకు అదే విధంగా మండలాల వారీగా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల నియామకం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నేరెళ్ల సతీష్ రెడ్డిని నియమిస్తూ మండల కోఆర్డినేటర్లుగా తాటిపల్లి గ్రామానికి చెందిన సుర సాయి కృష్ణారెడ్డి ముత్యంపేట గ్రామానికి చెందిన నల్ల సాయికిరణ్ ను నియమిస్తూ అదేవిధంగా ఆరు మండలాలకు చెందిన కోఆర్డినేటర్లను కూడా నియామకం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. చొప్పదండి నియోజకవర్గం లో మరియు ఆరు మండలాల కోఆర్డినేటర్స్‌గా నియమితులైన అభ్యర్థులను చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం వారి స్వగృహంలో శాలు వాతో సన్మానించడం జరిగింది.ఇట్టి నియామకానికి సంబంధించి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి అదేవిధంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి నూతనంగా నియమితులైన కోఆర్డినేటర్ లు ధన్యవాదాలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

**-బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ**





**కోనరావుపేట: ఆగస్టు.29(ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయాలని మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు కొనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకుల కు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని అన్నారు అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తల తో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు అలాగే సమావేశం అనంతరం వెంకట్రావుపేట నుండి బావు సాయిపేట గ్రామంల మధ్య మూల వాగు ఉధృతంగా ప్రోహిస్తున్నందున వాగును పరిశీలించరూ మరియు రెండు గ్రామాల మధ్య రక పోకలు అంత్యరం ఏర్పడటం వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు వర్షాకాలం ఎక్కువ ఉండటం వలన వాగులు దాటవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని వర్షలు కురుస్తున్నప్పుడు రైతులు కరెంట్ మోటార్ల వద్దకు వెళ్లినప్పుడు తగు జాగ్రత్త వహించాలి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు,జిల్లా కౌన్సిల్ నెంబర్ గోట్టే రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్,బీజేపీ కొనరావుపేట మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉప అధ్యక్షులు చింతల పరుశురాం,చీకటి మధు, కార్య దర్శి పాలకుర్తి శ్రీను,సీనియర్ నాయకులు పురుషోత్తం రావు, జవాజి తిరుపతి గౌడ్, జింక వెంకటి,మోతుకు మోహన్, అబ్బాసాని రాములు, జయంత్ రెడ్డి ,నేరెళ్ళ లింబయ్య గౌడ్, బోయిని నరసయ్య, శంకర్ , మరియూ సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్, లంబ వేణు, కడర్ల వికాస్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు ఉంటే అందించాలి**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు-29: (ప్రజా జ్యోతి):**

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శు క్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 12 మండలాల పరిధిలో 260 గ్రామ పంచాయతీ లలోని 2268 వార్డులలో 3,52,134 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2268 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. 600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేస్తున్నామని ,జిల్లా %శ్రీశీ% ఎక్కడైనా అదనపు పోలింగ్ కేంద్రం అవసరమంటే వివరాలు అందిస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, డివిజనల్ పంచాయతీ అధికారి నరేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# నిజాయితీని చాటుకున్న హొంగార్డ్ నరసయ్య



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి:** హడావుడిలో మనీపర్సును పోగొట్టుకున్న వ్యక్తికి సమాచారం అందించి తిరిగి పర్సును ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు కరీంనగర్ కు చెందిన హొంగార్డు నరసయ్య,టాపిక్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తన యొక్క మనీ పర్సు శుక్రవారం ఉదయంకరీంనగర్ మార్కెట్లో రోడ్డుపై పడిపోయింది.అందులో రూ.6వేల 5వందల నగదు తో పాటు బ్యాంకు కార్డులు ఉన్నాయి. రోడ్డుపై పడ్డ పర్సును అక్కడే విధులు నిర్వహిస్తున్న హొంగార్డు నరసయ్య గమనించి అధికారులకు సమాచారం ఇచ్చాడు.

వారి సూచన మేరకు పర్సులో ఉన్న వివరాల ఆధారంగా వ్యక్తికి సమాచారం అందించి పర్సును తిరిగి ఇచ్చేశాడు. నిజాయితీని చాటుకున్న హొంగార్డు నరసయ్యను ట్రాఫిక్ ఎస్సై సురేష్ తోటి సిబ్బంది అభినందించారు,

# సెర్ప్ సిబ్బంది బదిలీలు

**గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో ఆదేశాల మేరకు 53 మందికి స్థానచలనం**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 29 (ప్రజా జ్యోతి ):**

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేశారు. జిల్లాలోని ఎల్ 2, ఎల్ 1, ఎంఎస్ సీసీఎస్ 53 మంది ఉద్యోగులకు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కౌన్సిలింగ్ నిర్వహించి, బదిలీ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,,అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఇబ్బందులు

**కేంద్ర మంత్రులు బిజెపి ప్రభుత్వం విఫలం**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు**



**కోనరావుపేట: ఆగస్టు.29(ప్రజా జ్యోతి):**

రితెలంగాణకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు ఆరోపించారు. ఈరోజు కోనరావుపేట మండల%శీ% సుద్దాల గ్రామంలో విలేకర్ల సమావేశం నిర్వహించరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి మంత్రుల నిర్లక్ష్యం కారణంగా రైతంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. గ్రామీణ ప్రాంతాలలో సొసైటీలలో రైతులు క్యూలు కడుతూ వేసుకున్న పంట ఎక్కడ పాడైపోతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు కనబడడం లేదా అని అన్నారు రాష్ట్రానికి రావలసిన కోటా ప్రకారం యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం తెలంగాణకు ఇంకా రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందని దాన్ని అందించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వలనే రైతంగం ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మొదటినుంచి బిజెపికి రైతులు అంటే చిన్న చూపు అని గతంలో రైతన్న నడ్డి విరిచే నల్ల చట్టాలు తీసుకొచ్చిందని , దేశవ్యాప్తంగా సమరసిరంగా పోరాడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రైతంగం పట్ల కేంద్ర ప్రభుత్వాము వివక్షత చూపుతుందని అన్నారు ఇప్పటికైనా రైతన్నకి సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులందరినీ ఏకం చేసి ప్రభుత్వ0 అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మాసం సురేష్, రవి. బాబు. భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడలతో ఎన్నో ప్రయోజనాలు

-కళాశాల ప్రిన్సిపాల్ జయ



తంగళ్ళపల్లి ఆగస్టు 29: (ప్రజా జ్యోతి): క్రీడలతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జయ తెలిపారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జయ మాట్లాడుతూ పిల్లలకు వారి జీవితంలో ఆటల ప్రాముఖ్యతను వివరించారు. ఆటలలో పాటించాల్సిన నియమ నిబంధనలతో క్రీడలతో కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ జాతీయ క్రీడ దినోత్సవన్ని భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ గౌరవ సూచకంగా అతని పుట్టినరోజు నా జరుపుకుంటారని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం అన్నారు.

## గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్




కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 29: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గల గణపతి ల వద్ద మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున ప్రత్యేక పూజలు శుక్రవారం రోజున చేపట్టారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి 50, వేలు ఆర్థిక సహాయం అందజేసిన

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 29: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బైరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరామనారావు శుక్రవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఆర్థిక సహాయంగా 50వే లు అందజేశారు ఈయన వెంట మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేనసదయ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ మాదాసి సతీష్ మాజీ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం దేవేందర్ ఇనగంటి రవి సురేష్ నిమ్మ లా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్లల్లో తనిఖీలు



కరీంనగర్ క్రైం, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి: కరీంనగర్ లో మరోసారి ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు.శుక్రవారం కరీంనగర్ బస్టాండ్ పక్కనే ఉన్న దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్,నటరాజ్ బార్ అండ్ రెస్టారెంట్ పలు రెస్టారెంట్లలో అధికారులు తనిఖీలు చేయగా అధికారులు అవాక్కయ్యారు,ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పి. రోహిత్ రెడ్డి,వి.అంకిత్ రెడ్డి లు మాట్లాడుతూ దర్బార్ బార్ లో ముందు రోజు మిగిలిన మటన్,కార్న్, వెజ్ మంచూరియా లాంటి ఐటమ్స్ ను గుర్తించి పారవేయడం జరిగిందని తెలిపారు,అలాగే బార్ లో హైజీన్ కి సంబంధించిన లోపాలు లు కూడా గుర్తించి వాటికి నోటీస్ ఇష్యూ చేయడం జరిగిందన్నారు.నటరాజ్ బార్ లో కిచెన్‌లో పరిస్థితి చూసి ఫుడ్‌సేఫ్టీ అధికారులే అవక్కైన పరిస్థితి నెలకొందన్నారు.సిబ్బంది కూడా ఎటువంటి ఆహార భద్రత జాగ్రత్తలు పాటించడం లేదన్నారు,పై రెండు బార్స్ కి నోటీస్ లు అందించి ఈ నోటీస్ లో వారు చేయవలసిన మార్పుల గురించి క్లియర్ గా వివరించడం జరిగిందన్నారు,



# విద్యార్థి దశ నుండే ఓటు ద్వారా ఎన్నిక నాయకత్వం తెలుసుకోవాలి

ప్రెసెంట్ పాఠశాలల చైర్మన్ ఎస్ డబ్ల్యు ఆయాజ్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 29: విద్యార్థి దశ నుండే ఓటు ప్రాముఖ్యతను తెలుసుకుంటూ సమాజంలో నాయకుడిగా ఎదగాలని ప్రెసెంట్ పాఠశాలల చైర్మన్ ఎస్ డబ్ల్యు ఆయాజ్ విద్యార్థులకు సూచించారు మండలంలోని ఇప్పలపల్లె గ్రామ సమీపంలో గల రీసెంట్ పాఠశాలలో నీ విద్యార్థులకు మాక్ ఎన్నికలను శుక్రవారం రోజున నిర్వహించారు విద్యార్థులు ఓట్లు వేసి నాయకులను ఎన్నుకున్నారు ఈ ఎన్నికల ద్వారా విద్యార్థులు ఎన్నిక ప్రక్రియను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సి ఈ ఓ సయ్యద్ తహబిలాల్ ఎండి జమీర్ ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# కుట్ర పూరితంగా సీఎం ఎల్లంపల్లి సందర్శనకాంగ్రెస్ పార్టీ వి బురద రాజకీయాలు

బి ఆర్ ఎస్ నేత హరీష్



గోదావరిఖని , ఆగస్టు 29(ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దురుద్దేశ కుట్ర దాగి ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ప్రైవేట్ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కామారెడ్డి,మెదక్,సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి ఎల్లంపల్లికి సందర్శన వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు.వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి,ఇక్కడ గోదావరికి హారతి ఇచ్చి మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.సీఎం వైఖరి బురద రాజకీయాలకు నిదర్శనం అన్నారు.కేసీఆర్ పాలనలో సజీవనది ఉన్న గోదావరి ఇపుడు ఎడారిలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని వాపోయారు.రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలాయిందని,రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు.కాళేశ్వరం కూలిపోతుంది,మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు.గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమేనన్నారు.కాళేశ్వరం వ్యయం రూ.85 వేల కోట్లు మాత్రమేనని,లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానానికి నిదర్శమని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవాకులు మానుకోవాలని,రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్దంగా ఉందని హరీష్ హెచ్చరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగు,తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి,రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తథ్యమని ఆయన హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్,కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి,బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ,మేరుగు చంద్రమౌళి,పరుశ స్వాతి,మేకల రామస్వామి,బొట్ల పోషం,అల్లి గణేష్,పొన్నం రాజయ్య,కొండ సురేష్,గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్,ములుగూరి శ్యామ్ పాల్గొన్నారు.

# దౌత్యంలో ప్రధాని విఫలం

**బిజెపి వల్లనే యూరియా కొరత**

**ప్రజా సమస్యలను రాజకీయం చేయొద్దు**

**తెలంగాణపై కేంద్రం వివక్ష పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**



**గోదావరిఖని , ఆగస్టు 29(ప్రజా జ్యోతి):** దౌత్య పరంగా ప్రధాని ప్రధాని మోడీ వైఫల్యం చెందారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చైనా వంటి పొరుగు దేశాలతో ప్రధానమంత్రి సత్సంబంధాలు కొనసాగించలేకపోతున్నారని,దీంతో చైనా సరిపడా యూరియా రావడంలేదని వాపోయారు.బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తుందని,తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపెట్టడం వల్ల యూరియా కొరత ఏర్పడిందని,దీంతో రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.9 లక్షల టన్నుల యూరియాకు గాను 4.5లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇప్పటివరకు అందించిందని గుర్తు చేశారు.యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఆర్ ఎఫ్ సి ఎల్ లో సరిపడా యూరియా ఉత్పత్తి కావడం లేదన్నారు.ఈ విషయంపై కేంద్ర మంత్రితో మాట్లాడామని,హెడ్ ఆఫీస్ రామగుండానికి తరలించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.రక్షణ చర్యలు పాటించకాపోవడం వల్ల పైప్ లైన్ నుంచి గ్యాస్ లీకేజీ అవుతుందన్నారు.తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించామన్నారు.విదేశాల నుండి రావలసిన 30 లక్షల టన్నుల యూరియా రాలేదని మంత్రులు తెలిపినట్లు ఎంపీ చెప్పారు.రామగుండం ఎరువుల కర్మకారాన్ని సందర్శించి కర్మకారంలో ఏర్పడిన లోపాలను తెలుసుకున్నామని,కర్మగారంలో తలెత్తిన లోపాలను సరిదిద్ది ఉత్పత్తి దశలోకి తీసుకురావాలని ఆదేశించామని,అధికారుల నిర్లక్ష్యంతో ప్లాంట్ లో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని కేంద్ర మంత్రులకు వివరించామన్నారు.ప్రధాని గ్రౌండ్ లెవల్ లోకి వచ్చి ఫ్యాక్టరీలో జరిగే లోపాలపై సమగ్ర విచారణ జరిపించాలని,బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రామగుండం విమానాశ్రయంపై ఇప్పటికే కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చామని,ఆంధ్రప్రదేశ్ కు ఎనిమిది నుంచి పది విమానాశ్రయాలు ఉంటే తెలంగాణలో మాత్రం ఒకే ఒక విమానాశ్రయం ఉందన్నారు.రామగుండం ప్రజల చిరకాల కోరిక నెరవేర్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.పాలకుర్తి మండలం కన్నాల ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర మంత్రులను,రైల్వే అధికారులను కలిశామని,రూ.80 కోట్ల నిధులతో నిర్మాణానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని,త్వరితగతిన పనులను ప్రారంభించి ప్రజా రవాణా మెరుగుపడేలా చూస్తామని హామీ ఇచ్చారు.రూ.150 కోట్లతో ఈ ఎస్ ఐ ఆసుపత్రి టెండర్ పనులకు పిలిచినట్లు చెప్పారు.వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంశీ కృష్ణ కోరారు.ఎలాంటి సహాయం కావాలన్న అధికారులు,ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, తాము అందుబాటులో ఉంటామని వెల్లడించారు.

## గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన

**– మున్సిపల్ కమిషనర్ రమేష్**



**సుల్తానాబాద్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను, పారిశుధ్య పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ పరిశీలించి ,జెసిబి ద్వారా ముళ్ళ పొదలను పిచ్చి మొక్కలను తొలగింపు త్వరితగిన పూర్తి చేస్తూ, నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాతగు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏయ్ రాజ్ కుమార్ సెక్షన్ ఇ%శీ%న్చార్జి రాజు ,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఎదుట ముగ్గురు వ్యక్తుల బైండోవర్

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ తహసిల్దార్ రాజేష్ ఎదుట ముగ్గురు వ్యక్తులను శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీసులు బైండోవర్ చేశారు,రూరల్ సీఐ అనుముల నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం బొమ్మకల్ గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ట్రాక్టర్ పై వెళ్తుండగా అదే గ్రామానికి చెందినబొడిగె రాజశేఖర్(25), కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన సాయి మనీష్(24) మరో వ్యక్తి ముగ్గురు కలిసి బైక్ పై ట్రాక్టర్ ముందు వెళ్తుండగా నేరెళ్ల శ్రీనివాస్ తన ట్రాక్టర్ హారన్ కొట్టగా ప్రక్కనకు జరగలేదు,మద్యం మత్తులో ఉన్న ఈ ముగ్గురు వ్యక్తులు తమకే హారం కొడతావా అంటూ శ్రీనివాస్ పై దాడికి పాల్పడ్డారు,దీంతో బాధితుడు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు,శుక్రవారం ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి తహసిల్దార్




ఎదుట బైండోవర్ చేసినట్టు సిఐ తెలిపారు,అర్ధ రాత్రిళ్ళు రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు,

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**

**కోనరావుపేట: ఆగస్టు.29(ప్రజా జ్యోతి):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి అన్నారు కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో సైబర్ నేరాలు రోడ్డు భద్రత పైన అవగాహన కల్పించారు ఈ మధ్యకాలంలో నమోదవుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు అధికారుల మని ఆరోగ్యశ్రీ అధికారులమని నమ్మిస్తూ మన బ్యాంకు అకౌంట్ వివరాలు అలాగే ఓటీపీలు అడుగుతారని వారిని నమ్మి మోసపోవద్దని తెలిపారు మన సెల్ఫోన్ కు వచ్చే ఓటీపీ లను పాలు పంచుకోకూడదని సూచించారు వాట్సాప్ ద్వారా వచ్చే ఏపీకే ఫైల్స్ వంటివి డౌన్లోడ్ చేయవద్దని వాటి ద్వారా మన బ్యాంకు వివరాలు సైబర్ నేరగాళ్లకు తెలిసే



అవకాశం మనమే కల్పించినట్లైత దాని తెలిపారు ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే 1930 కు ఫోన్ చేయాలని లేకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు అలాగే రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలని మద్యం తాగి వాహనం నడపకూడదని అన్నారు ఏవైనా ప్రమాదకర పరిస్థితులు జరిగినప్పుడు 100 కు డయల్ చేయాలని తెలిపారు అత్యవసర సమయంల మాత్రమే 100 కు డయల్ చేయాలని ఈ మధ్య కొందరు మద్యం మత్తులో అనవసరంగా 100 కు డయల్ చేయడంవలన అత్యవసర సేవలను దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు అలాగే వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు కరెంటు మోటార్ల దగ్గరకు పోయిన ఎడల తగిన జాగ్రత్తలు వహించాలని కోరారు ప్రజలకు ఇతర సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్కు రావాలని ప్రజలకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని వినాయకునికి వినతి

**- ఏబీవీపీ నాయకుల వినూత్న నిరసన**



**హుజురాబాద్, ఆగస్టు 29, ప్రజా జ్యోతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి, తగిన బుద్ధి చెప్పి పెండింగ్ లో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లను విడుదల చేసే విధంగా దీవించాలని వినాయకున్ని ఏబీవీపీ నాయకులు వేడుకున్నారు. శుక్రవారం పట్టణంలోని వినాయక మండపంలో వినాయకునికి వినతి పత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోస్కుల అజయ్ మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గుసలు తప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కారు ఆరు గ్యారెంటీ ల పేరుతో రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని, విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లను విడుదల చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తూ విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కొయ్యల అంజి, నగర సంయుక్త కార్యదర్శి శ్రీశాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.